# SIR C R REDDY COLLEGE

**(AIDED & AUTONOMOUS)**

**ELURU - 534 007, W.G. DIST. A.P. INDIA**


కందుకూరి వీరేశలింగం శతవర్థంతి సందర్భంగా

## అంతర్జాతీయ సదస్సు International Conference

## साहित्यस्य संस्करणदृक्पथः సాహిత్యం - సంస్కరణ దృక్పథం साहित्य-सुधारवादी दृष्टिकोण

**14th & 15th December 2018**

**Sponsored by UGC (Autonomous Grants)**



**in Association with**
**Department of Language & Culture, Govt. of A.P.**

## భావవీణ ప్రత్యేక సంచిక

International Journal of Telugu, Literary, Culture & Language Study
Special Edition. Vol - I. Dec - 2018
ISSN No. 2456-4702 (UGC approved Journal No. 42500)

**Organised by Telugu & Oriental Languages**
**(Sanskrit & Hindi)**

Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram
(THRICE ACCREDITED AT 'A' LEVEL BY NAAC, BENGALURU : COLLEGE WITH POTENTIAL FOR EXCELLENCE)
AN ISO - 9001:2015 CERTIFIED INSTITUTION

# ఆంధ్రాలో సంఘసంస్కరణ- సాహిత్యం - కందుకూరి - పరిశీలన

**A SANTOSH RAO** M.A., M.Phil., SLET,
Lecturer in History,
Y.V.N.R GOVT. DEGREE COLLEGE
KAIKALUR, KRISHNA DIST.

పందొమ్మిదవ శతాబ్దంలో ఆంగ్లేయులు పరిపాలిస్తున్న రోజుల్లో భారతదేశంలో భాగంగా ఆంధ్రదేశంలో కూడా సాంఘిక, మత రంగాలలో సంస్కరణ భావాలు వ్యాపించాయి. మరో వైపు జాతీయోద్యమం కూడా వ్యాపించింది. ఆంధ్రదేశంలో పద్నెగ సంస్కరణలను రెండు ప్రధాన భాగాలుగా గుర్తించవచ్చు. మొదటిది సంఘపరమైనది. రెండవది భాషా సాహిత్యాలకు సంబంధించినది. ఈ రెండూ పరస్పరం ప్రభావితం చేసుకుంటూ ఆధునిక చైతన్యాన్ని వ్యాపింపజేశాయి. సాంఘిక, సాంస్కృతిక రంగాలకు చెందిన ఎందరో ప్రముఖులు సంప్రదాయం పేరుతో అటు సంఘంలోనూ, ఇటు సాహిత్యంలోనూ కొనసాగుతూ ఉన్న అశాస్త్రీయమైన అంశాలను సంస్కరించడానికి పూనుకున్నారు. సంఘంలో కరుడుగట్టిన అవిద్య, కన్యాశుల్కం, బాల్యవివాహాలు, వితంతువుల సమస్య, అస్పృశ్యతా సమస్య మొదలైన దురాచారాల్ని రూపుమాపడానికి కందుకూరి వీరేశలింగం, రఘుపతి వెంకటరత్నంనాయుడు, గురజాడ అప్పారావు మొదలైనవారు ఎందరో కృషిచేశారు. అలాగే భాషాసాహిత్య రంగాల్లో క్షీణదశలో ఉన్న విలువలను సంస్కరించి వస్తువులోనూ, రూపంలోనూ, అభ్యుదయ భావాలతోనూ, నవ్యప్రక్రియల్లో రచనా వ్యాసంగాన్ని ఆరంభించిన ప్రముఖుల్లో కందుకూరిని మొదటి వరుసలో పేర్కొనాలి.

## సంస్కరణ :

సంస్కరణ అంటే సంస్కరించటం, మార్పు తీసుకురావటం. మార్పు రెండు రకాలు మెల్లగా, క్రమంగా జరిగేవి, హఠాత్తుగా జరిగేవి. మొదటి దానికి సంస్కరణ అనే పదం సరైనది. రెండవ దానికి విప్లవం అనే పదం వాడుకలోకి వచ్చింది. సాధారణంగా సంస్కరణ పాక్షికంగానూ, విప్లవం సమగ్రంగానూ ఉంటుంది. సంస్కరణ శాంతియుతంగా, విప్లవం హింసాత్మకంగా జరుగుతుంది.

సంస్కరణ ఎంతోకాలం జరిగితే గానీ చివరకు విప్లవం అనేది రాదు. ఆర్థిక రంగంలో పాక్షిక పోరాటాలు సర్వవ్యాపిత సమ్మెకు దోహదం చేస్తాయి. రాజకీయ రంగంలోనూ అదేవిధంగా ప్రక్రియ కనిపిస్తోంది. సామాజిక మార్పులు సాహిత్యంలో రచనా రూపాలు, సాహిత్య దృక్పదాలు ఇవేవి ఈ సూత్రీకరణకు అతీతాలు కావు. కనుక సంస్కరణను నిరసించలేము. కాకపోతే పరిశీలిస్తే సంస్కరణ యొక్క ఆచరణ రెండు రూపాలలో కనిపిస్తోంది. అవి సంస్కరణ వాదుల సంఘసంస్కరణ కార్యక్రమాలు, విప్లవ వాదుల సంస్కరణ కార్యక్రమాలు. ఆచరణలో ఈ రెండింటికి పెద్ద తేడా ఏమి లేదు.

## సంస్కరణ నిర్వచనం

"మానవ సమాజం అమానుష విధానలకు బలవుతున్నపుడు అనుసరింపబడుతోంది. ఈ విదానం సంఘంలో ప్రవాహగుణం లోపించి దురాచారల చేత స్తబ్దతను, జడత్వాన్ని పొందినపుడు

తిరిగి సమాజాన్ని చైతన్యవంతం చేసి దాన్ని సుఖమయం చేయడానికి పనికి వస్తుంది. వరకట్నం, కన్యాశుల్కం, బాల్యవివాహాలు, అస్పృశ్యత మొదలైన అనేక సాంఘిక సమస్యల నుండి సంఘాన్ని రక్షించడానికి ఇది తోడ్పడుతుంది." అంటారు ముదికొండ వీరభద్రయ్యగారు.

విప్లవం ఆకస్మికంగా వచ్చే మార్పు. సంస్కరణ నిరంతరం కొనసాగే ఒక సాధన. "అసలు సంస్కరణ అంటే ఏమిటని చూస్తే సాంప్రదాయానుగుణంగా వచ్చే ఒక పద్ధతిలో కాలానుగుణమైన మార్పును అవుచిత మంతంగా తీసుకొని రావడమే అని చెప్పవచ్చు". అంటారు డా॥పి.సుమతి నరేంద్ర గారు.

సంస్కరణ అంటే మార్పు, విప్లవం అంటే పెనుమార్పు. సంస్కరణ భావాల ప్రచారం విప్లవ భావ వ్యాప్తికి రంగం సిద్ధం చేస్తోంది, మార్గం సుగమం చేస్తోంది. ఉన్న వ్యవస్థలో మార్పును ప్రోత్సహిస్తే అది వ్యవస్థను మార్చటానికి దారి తీస్తాయి. సంస్కరణ అనే పదం విశాలమైన అర్థం కలది. విప్లవం సంస్కరణలో అంతర్భాగమే. అంటే విప్లవానికి నాంది సంస్కరణ.

**ఆధునిక సాహిత్యం :**

ఆధునిక తెలుగు సాహిత్యంలోనూ నూతన సాహిత్యయుగం ప్రారంభమయ్యింది. దీనికి వీరేశలింగం పంతులు గారు, గురజాడ అప్పారావు గారు ఆద్యులు. ఆంధ్రదేశంలో కందుకూరి వీరేశలింగం నుండి సామాజిక చైతన్య విజృంభణ మనకు స్పష్టంగా కనిపిస్తోంది. సమకాలీన సమాజంలోని దుర్లక్షణాలను తొలగించే సంస్కరణోద్యమంగా మొదట దర్శనమిస్తోంది. వీరేశలింగం గారు ప్రధానంగా స్త్రీ సమస్యల పరిష్కారానికే తన జీవితాన్ని అంకితం చేసారు. ఆయన సాహిత్య రంగంలోనూ అదే సంస్కరణ దృష్టితో ప్రవర్తిస్తూ తన వివిధ రచన రూపాల ద్వారా సాహిత్యాన్ని బహుముఖంగా అభివృద్ధి పరిచారు. రఘుపతి వెంకటరత్నం నాయుడు గారు మతపరంగా, ఆచరణ పరంగా సంఘ సంస్కరణోద్యమాన్ని బలపరిచారు.

తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు సంఘసంస్కర్త వ్యవహారిక భాష ఉద్యమకర్త మన కందుకూరి వీరేశలింగపంతులు గారు సంఘసంస్కరణలకు సామాజిక దురాచారాల నిర్మూలనకు, వేశ్యావృత్తి నిర్మూలనకు, మూఢాచారాలపై తిరుగుబాటుకు నిరుపమానమైన కృషి చేసిన యుగకర్త మన కందుకూరి వీరేశలింగం పంతులుగారు ఆధునిక తెలుగు భాషకు, ఆధునిక తెలుగు కవిత్వానికి తనదైన ముద్రను వేసిన అభ్యుదయవాది. హేతువాదిగా గణతికెక్కిన ఈయనకు గద్యతిక్కన, గద్యవాఙ్మయ బ్రహ్మ అనే బిరుదులు కూడా కలదు.

**కందుకూరి తొలి జీవితం :**

కందుకూరి వీరేశలింగం పంతులు గారు 1848 ఏప్రిల్ 16వ తేదిన రాజమహేంద్రవరంలో సనాతన సాంప్రదాయమైన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించెను. తల్లి పున్నమాంబ, తండ్రి సుబ్బారాయుడు. నాలుగేళ్ళ వాయస్సునందే తండ్రి మరణించడంతో తన పెదతండ్రి దగ్గర పెరిగి పెద్దవాడయ్యెను. చిన్నప్పుడే మసూచి వ్యాధితో పోరాడి విజేత అయి వీరేశలింగం గారు జీవితాంతం పోరాటంలోనే గడిపెను. పాఠశాలలో ఒక ఆంగ్ల ఉపాధ్యాయుడు సరిగా పాఠాలు చెప్పుట లేదని ఆ రోజులలోనే సమ్మె నిర్వహించిన దిశాలి. ఇట్లు కార్యదీక్ష, సాహసం, జిజ్ఞాసతృష్ణ, చిన్ననాటి నుండే వీరేశలింగం గారికి అలవడిన స్వాభావిక గుణములు. పెద్దల నిర్ణయం ప్రకారం తనకు 13 సంవత్సరాల ప్రాయంలోనే బాపమ్మ(కందుకూరి రాజ్యలక్ష్మీ) అనే 9 ఏళ్ళ బాలికను వివాహము చేసుకొనెను. పెరిగి పెద్దయ్యాక వీరేశలింగం గారు ఇటువంటి దురాచారాలను నిర్మూలనకే కృషి చేసాడు.

1870లో మెట్రిక్యూలేషన్ పరీక్షలో పాసై నెలకు రూ.25/- వేతనంపై ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించెను. 1872లో కోరంగి హైస్కూల్ ప్రధానోపాధ్యునిగా నియమింపబడెను. ఆ తరువాత రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలో, మద్రాసు ప్రసిడెన్సీ కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా పనిచేసెను. తప్పులు నడులు ఉన్న గుఱ్ఱమును కొనెను. ఆ గుఱ్ఱమే బండి వాడు నిద్రపోవుచున్నపుడు వీరేశలింగం గారిని సురక్షితంగా ఇంటికి చేర్చెను. 130కి పైగా గ్రంధాలు రచించెను. వాటిలో ముఖ్యమైనవి ఏమనగా

1. రాజశేఖర చరిత్ర
2. సత్యరాజ పూర్వదేశ యాత్రలు
3. ఆంధ్రకవుల చరిత్ర
4. సరస్వతీ నారధా విలాపం 1895
5. నీతి పద్యాలు
6. కాళిదాసు శాకుంతలం(తెలుగు అనువాదం)
7. కావ్యసంగ్రహం – లక్షణ గ్రంథం
8. ఋగ్వేదానికి తాత్పర్యం
9. చంద్రమతి చరిత్ర
10. సత్యవతి చరిత్రము

**సంఘసంస్కర్తగా కందుకూరి :**

ఆధునిక ఆంధ్రసమాజ పితామహునిగా కీర్తి గాంచిన ఈయన ఒక రచయితగా, సంఘసంస్కర్తగా, అభ్యుదయవాదిగా, హేతువాదిగా, యుగకర్తగా, వ్యవహారిక భాషా ఉద్యమకర్తగా, కథ, ప్రహసనము,

నవల మొదలగు ప్రక్రియలకు తెలుగులో ఆద్యుడిగా, మూఢ నమ్మకాలపై తిరుగుబాటు చేసిన వ్యక్తిగా, సమాజంలో చైతన్యమును తీసుకు వచ్చిన వ్యక్తిగా, బాల్యవివాహాలను వ్యతిరేకించిన వ్యక్తిగా, వితంతు వివాహాలను ప్రోత్సహించిన వ్యక్తిగా, వేశ్యావృత్తిని ఖండించిన వ్యక్తిగా బహుముఖ రూపాలలో సేవలందించిన వ్యక్తిగా, తన రచనలలో వ్యవహారిక భాషను ఉపయోగించి సామాన్యులకుసాంఘిక దురాచారలపై అవగాహన కల్పించి సమాజంలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టారు.

యువజన సంఘాలను స్థాపించి బాల్యవివాహాలుకు వ్యతిరేకంగా పోరాడారు. దగ్గరుండి వితంతు వివాహాలను జరిపించారు. తన రచనలు ద్వారా సమాజోద్ధరణకు పూనుకొన్న వ్యక్తి, సాహిత్యమును ఆయుధంగా చేసుకొని సమూరశంఖం పూరించిన గొప్ప మానవతావాది. తన ఉన్నత భావాలతో సాహిత్యమును మరియు వ్యవహారిక భాషను ఆలంబనగా చేసుకొని సాంఘిక దురాచారాలపై తిరుగుబాటు చేసిన వ్యక్తి. ఆనాటి సమాజములో బాల్యవివాహాలు చెయడం మరియు వితంతువులకు వివాహాలు చేయకపోవడానికి కారణం స్త్రీలకు విద్య లేకపోవడమే అని బావించి 1874లో ధవళేశ్వరంలో బాలికొన్నత పాఠశాలను స్థాపించారు. తన సంఘసంసణకు, సాంఘిక దరాచారాలపై పోరాడడానికి 1876సం॥లో హాస్యసంజీవిని మరియు వివేకవర్థిని వంటి పత్రికలను స్థాపించి సాంఘిక దురాచారాలకు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పత్రికల ద్వారా ఆనాటి సాంప్రదాయ మరియు సనాతన సమాజములో మార్పులు తీసుకు రావడానికి ప్రయత్నించిన గొప్ప దిశాలి కందుకూరి వీరేశలింగం పంతులు గారు.

ఆనాడు ఆయన కోరుకున్న మార్పులు మన కాలంలో పూర్తిస్థాయిలో చూడగలుగుతున్నాం. దానికి కారణం ఆయన దార్శిక దృష్టే. ఈ రోజుల్లో ఆయన కోరుకున్న మహిళా సాధికారతను అటు సేవారంగంలో, పారిశ్రామిక రంగంలో మరియు వ్యవసాయ రంగంలో చూడగలుగుతున్నాం. మహిళలు అంతరిక్షంలో, సాయుధ ధళాల్లో, రాజకీయ రంగంలో, బ్యాంకింగ్ మరియు ఇన్సూరెన్స్ రంగంలో రాష్ట్రపతులుగా, ప్రధానులు, స్పీకర్ల, బ్యాంకింగ్ అధిపతులుగా, ముఖ్య కార్యనిర్వాహణాధికారులు, వివిధ ప్రభుత్వాధిపతులుగా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్‌లుగా బహుముఖ పాత్రలలో పని చేస్తూ తమ కార్యదక్షతను కనపర్చడం అనేది ఆయన కన్న కలలకు స్త్రీ విద్యకు ఆయన ఆనాడు ఇచ్చిన ప్రాధాన్యమే నేడు మనం చూస్తున్న మహిళా సాధికారత మనకు స్వాతంత్ర్యం సిధించిన తర్వాత మన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా విద్యకు ప్రాధాన్యం ఇచ్చారు. అంతేకాదు బాల్యవివాహాల నిషేదానికి చట్టాల తెచ్చాయి. వితంతు వివాహాలకు చట్టబద్దత తెచ్చాయి.

క్రీ.శ. 1883 సతీహితభోదిని అను పత్రికను స్థాపించి మహిళా అభ్యుదయానికి పాటుపడ్డారు. ఆనాడు రాజారామమోహనరాయ్ స్థాపించిన బ్రహ్మ సమాజం ఆయనలో ఒక గొప్ప మార్పుకు కారణమయింది. ఆనాటి సంఘంలో జరుగుతున్న వీశేషాలను తన నవల రాజ శేఖర చరిత్రము ద్వారా తెలియజేసాడు. బ్రహ్మసమాజములో ఉన్న ప్రముఖ వ్యక్తులైన రాజారామోహనరాయ్, కేశవ చంద్రసేన్, దేవేంద్ర నాథ్ ఠాకూర్ బావాలు మరియు ఆదార్శాలు పడి బ్రహ్మసమాజ వ్యాప్తికి కారణమయ్యాడు. ఈయన తన కాలంలో హితకారిణి సామాజమును, వితంతు శరణాలయమును స్థాపించాడు. స్త్రీ విద్యకు ఒక విద్యాలయాన్ని కూడా స్థాపించాడు. కందుకూరి వారి సంస్కరణాభిలాషను విదేశేయులు కూడా మొచ్చుకోవడం జరిగింది. శ్రీ ఈశ్వర చంద్ర విద్యాసాగర్ ప్రభావం వీరేశలింగం గారిపై ఎక్కువగా ఉంది.

ఈ నాటికి కొన్ని రాష్ట్రాలలో బాలబాలికలో నిష్పత్తిలో బాలికల సంఖ్య గణనీయంగా పడిపోవడం చూస్తున్నాం. మహిళలపై అకృత్యాలు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు పెరిగిపోవడం చూస్తున్నాం. పటిష్టమైన చట్టాలు ఉన్నప్పటికి నిందుతులు కొంతమంది తప్పించుకోవటం చట్టంలో లోపాలను ఎత్తి చూపుతుంది. గృహహింస, పనిచేసే చోట లైంగిక వేదింపులు, వరకట్న వేదింపులు రానురాను ఎక్కువవుతున్నాయి. అత్యున్నత స్థాయిలో మహిళాసాధికారత ఉన్న క్షేత్రస్థాయిలో మహిళాసాధికారత చేప్పుకొనేస్థాయిలో లేదనే గణాంకాలు చెపుతున్నాయి. మహిళా మరియు బాలికల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయి.

అందులో కొన్ని

1. బాలిక వివాహ నిషేద చట్టం, 2006 నాటికి 18సం॥లోపు వయస్సున్న 47% బాలికలకు వివాహలు జరుగుతున్నాయి.
2. ప్రత్యేక వివాహచట్టం, 1954
3. వరకట్న నిషేధిత చట్టం, 1961
4. భారత విడాకుల చట్టం, 1969
5. పని చేసే చోట లైంగిక వేదింపుల చట్టం 2013.

ఆనాడు కందుకూరి వీరేశలింగం పంతులు గారు స్త్రీవిద్యకు, స్త్రీ స్వాతంత్ర్యానికి పాటుబడటం వల్ల స్వాతంత్ర్యం సిద్ధించిన

తర్వాత మహిళా మరియు బాలికల రక్షణకు అనేక చట్టాలు వచ్చాయి. ఆయన దూరదృష్టి మరియు దార్శనికతకు ఇవే మచ్చు తునకలు. వీరేశలింగం పంతులు గారు ఆనాడు సమాజంలో దురాచారముగా ఉన్న వేశ్యవృత్తిని నిర్మూలించడానికి ప్రయత్నించాడు. అంతేకాదు సమాజంలో దురాచారాలు పోవాలంటే మహిళలకు విద్య అవసరమని గుర్తించాడు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపాడు.

నేటి సమాజంలో సోషల్ మీడియా ద్వారా అనేక అసాంఘిక కార్యకలాపాలు సోషల్ మీడియ వేదికగా మహిళలపై లైంగిక వేదింపులకు పాల్పడటం, మహిళల, బాలికల ఫోటోలను మార్ఫింగ్ చేసి వారిని అసభ్యంగా చూపడం, సెల్‌ఫోన్లో మరియు ఫేస్‌బుక్ ద్వారా అశ్లీల దృశ్యాలను పంపించి బెదిరింపులకు పాల్పడటం వంటి వికృత చేష్టలకు సోషల్ మీడియాను, స్మార్ట్‌ఫోన్లను ఉపయోగిస్తున్నారు.

మహిళా సాధికారతను కోరుకున్న కందుకూరి వారికి మనము ఇచ్చే గౌరవము ఇదా అనిపించక మానదు. ఆనాడే బ్రిటిష్ ప్రభుత్వం ఈయన దర్శినికత మరియు దూరదృష్టికి మెచ్చి వితంతు వివాహాలను చట్టబద్ధము చేసింది. 1893లో నాటి ప్రభుత్వం ఈయన సంఘసంస్కరణాభిలాషకు మెచ్చి "రావ్ బహుదూర్" బిరుదునిచ్చి సత్కరించింది.

నేడు భారతదేశంలో వేశ్యావృత్తిలో కూరుకుపోయిన అనేకమంది అబలలు దౌర్భాగ్యస్థితిలో జీవించడం జగమెరిగిన సత్యం. మహిళలు మరియు బాలికల అక్రమరవాణా దేశ వ్యాప్తంగా విస్తరించింది. వేశ్యావృత్తి నిర్మూలనకు పాటుబడిన మన కందుకూరి జీవించి ఉంటే ఇటువంటి విపత్కర పరిస్థితులకు చలించిపోయేవారు.

ఒక విధంగా మన కందుకూరి వీరేశలింగం పంతులు గారి గురించి అధ్యయానం చేసేటపుడు స్త్రీ వాదిగా, స్త్రీ పక్షపాతిగా, స్త్రీలు మరియు బాలికలపై జరిగే దురాచారాలను ఎండగట్టడంలో, వారిపై జరిగే ఆకృత్యాలను నిర్మూలించడంలో, స్త్రీలకు విద్యతో సమాజంలో ఉన్న దురాచారాలను పారద్రోలవచ్చు అని నమ్మిన అభ్యుదయవాదిగా , హేతువాదిగా, నవయుగ వైతాళికుడిగా, యుగకర్తగా, సమాజంలో దురాచారాలను ఖండించడంలో మానవాత వాదిగా, తన ఆదార్శములను, అభ్యుదయ భావాలకు వ్యవహారిక భాషను ఉపయోగించి తన సాహిత్య రచనల ద్వారా సమాజములో చైతన్యము తీసుకురావడానిక, చాందస వాదులలో సాంఘిక దురాచారల పట్ల సామాజిక స్పృహ పెంచడానికి కలమే ఆయుధంగా గళమే అస్త్రంగా, రచనలే ఆలోచనగా, పత్రికలే ప్రచార అస్త్రంగా ఆయన స్థాపించిన యువజన సంఘాలే సైన్యంగా, ఆనాటి చాందసవాదుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించిన ధైర్యశాలి మన కందుకూరి వీరేశలింగం పంతులు గారు.

ఆంధ్రసాంఘిక, సాంస్కృతిక పున:రుజ్జీవనద్యోమ పితామహుడు, స్త్రీ అభ్యుదయవాదిగా, సంఘసంస్కర్తగా సాంఘిక దురాచారాలపై గళమెత్తిన సంస్కరణాభిలాషగా, హేతువాదిగా, మానవతావాదిగా, స్త్రీ జనోద్ధారకునిగా కీర్తిని పొందెను. సాంఘిక దురాచారాలపై పోరాటానికి సాహిత్యమునే ఆయుధంగా చేసుకున్న ఆధునిక తెలుగు సాహిత్యవేత్తగా, వ్యవహారిక భాషను ఆయుధంగా చేసుకొని రచనలు సాగించిన తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమకర్తగా, మహిళా సాధికరతకు పాటుబడిన ఆధునిక స్త్రీ అభ్యుదయవాదిగా మనకు కందుకూరి వీరేశలింగం పంతులు గారు మనందరికీ సుపరిచితుడు.

అంతర్జాతీయ మహిళా పరిశోధన కేంద్రం ప్రకారం భారతదేశంలో 18 సంవత్సరాల లోపు బాలికలలో 47 శాతం బాల్య వివాహాలను చేసుకోవడం చూస్తుంటే కందుకూరి వీరేశలింగం పంతులు గారు కోరుకున్న సమాజము ఇదేనా అనిపించక మానదు. ఆనాటి సామజములో బాల్యవివాహాలు ఎక్కువగా జరిగేవి. బాలల హక్కులను హరించడం భారతదేశ సమాజంలో శతాబ్దాల పాటు సాగింది.

బాల్య వివాహాల నిషేద చట్టం 2007లో దేశంలో అమలులోకి వచ్చింది. ఈ చట్టం రపకారం బాలికల కనీస వివాహ వయస్సు 18సం॥గా బాలరు కనీస వయస్సు 21 సం॥గా ఉంది.

జాతీయ మహిళా కమిషన్ 1992 సం॥లో ఏర్పాటు చేసారు. ఇది చట్టబద్ధ సంస్థ. మహిళా హక్కులను కాపాడటం దీని బాధ్యత. మహిళలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించటం దీని విధి. మహిళల గౌరవాన్ని పెంచడం, మహిళ ఆర్థిక సాధికారతకు పనిచేయడం దాని విధులు. సమానవేతన చట్టం 1976 ప్రకారం పని చేసే చోటు మహిళలకు పురుషులతో

సమానంగా వేతనము ఇవ్వాలి. వేతన వ్యత్యాసాలను పురుషులు మరియు మహిళల మధ్య చూపించరాదని ఈ చట్టం చేబుతుంది.

వీరేశలింగం పంతులుగారు మహిళ మరియు బాలికల పక్షపాతిగా వారిపై జరిగే సాంఘిక దూరాచారాలను అడ్డుక్కొని, బాల్యవివాహాలకు ఎదురు నిలిచి ఎంతో ధైర్యసాహసాలు ప్రదర్శించి సఫలీకృతుడయ్యాడు. వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. ఈ విధమైన కార్యక్రమాలు చేయడానికి ఎంతో ఓర్పును, నేర్పును ప్రదర్శించాడు.

కానీ నేటి సమాజంలో భారత ప్రభుత్వం మహిళలు మరియు బాలికల హక్కుల పరిరక్షణకు అనేక సదుపాయాలు, చట్టాలు చేసినా ఇంకా సమాజంలో మహిళలు మరియు బాలికలు అబలుగానే జీవిస్తున్నారు. అంతే కాదు వారు రాజకీయ, ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యాలను పురుషులు తమ గుప్పిట్లో పెట్టు కోవడం శోచనీయం. నేడు దేశంలో వారిపై జరిగే లైంగిక దాడులుగానీ, మహిళల మరియు బాలికల అక్రమరవాణా, కొన్ని ప్రాంతాలలో జోగిని వ్యవస్థ ఉండటం, వంటి సాంఘిక దురాచారాలు ఇప్పటికే ఆధునిక యుగం మరియు సామాచార సమాజంగా చెప్పుకొనే 21వ శతాబ్దంలో జరగడం సమాజములో పురోగమనానికి ఏ సంకేతం అనుకోవాలి? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

స్త్రీల హక్కులు, స్వాతంత్ర్యం మరియు అన్ని రంగాలలో వారి సాధికారకతకు మనము ఇచ్చే గౌరవం ఇదేనా అని పించక మానదు. అంతేకాదు కందుకూరి వీరేశలింగం పంతులు గారికి స్త్రీలు విషయంలలో వారి భావాలు, ఆదర్శలకు మనమిచ్చే గౌరవం ఇదేనా అనిపించక మానదు.

స్త్రీలు స్వాతంత్ర్యాన్ని మరియు మహిళా సాధికారతను గుర్తించాలంటే ముందుగా వారిలో మార్పు రావాలి. పురుష సమాజంలో వారి హక్కులను పురషులు గౌరవించాలి. వారి ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వాతంత్ర్యాన్ని గుర్తించాలి. మరియు స్వాగితించాలి. అప్పుడే ప్రగతి రధచక్రాల్లాగా సమాజంలో స్త్రీ మరియు పురుష భాగస్వామ్యంలో సమాజం ఆర్ధక, సామాజిక, సాంస్కృతిక ప్రగతిని సాధిస్తుంది. సమాజంలో అసమానతలకు, సాంఘిక దురాచారాలకు చరమగీతం పాడినట్లు అవుతుంది.

బ్రిటీషు వారి కాలంలో కందుకూరి వీరేశలింగం మరణానంతరం 1929 సెప్టెంబరు 28న బాల్యవివాహాలు నిరోధక చట్టం అమల్లోకి రావడం జరిగింది. ఈ చట్టం ప్రకారం బాలుర కనీస వివాహ వయస్సు 18 బాలికల కనీస వివాహ వయస్సు 15 సం॥ నిర్ణయించారు.

ఈయన కుల నిర్మూలనకు వ్యతిరేఖంగా పని చేసాడు. 1881 డిసెంబరు 11న తమ ఇంట్లో మొట్ట మొదటి వితంతు వివాహము చేసాడు. తొమ్మిదేళ్ళ బాల వితంతువు గౌరమ్మ రేవూడికి చెందిన పిల్ల వరుడు గోగులపాటి శ్రీరాములుకి వివాహం చేసారు. ఈ పెళ్ళి పెద్ద ఆందోళనకి దారి తీసింది. పెళ్ళికి వెళ్ళిన వారి నందరినీ సమాజం నుండి వెలివేశారు. ఆనాటి సమాజంలో చాందశవాదుల నుండి ఎంతో ప్రతిఘటన ఎదరైనా పట్టుబట్టి సుమారు 40 వితంతు వివాహాలు జరిపించాడు. స్త్రీల కొరకు సతీహిత భోదని అనే పత్రికను కూడా నడిపాడు. ఆయన భార్యతో పాటు అతని మిత్రులు మరియు ఆయన విద్యార్థులు సంఘసంస్కరణలలో అతనికి తోడ్పాటును అధించారు. మతమనే ముసుగులో అధోగతిలో ఉన్న హైందవ సమాజములోని దురాచారాలపై విప్లవం శంఖం పూరించాడు.

ఒక వ్యక్తిగా, సంఘసంస్కర్తగా, రచయితగా అనేక విశిష్టతలు వీరేశలింగం గారికి ఉన్నఆయి. అనేక విషయాలలో ఆంధ్రులకు ఆయన ఆధ్యుడు. ఆయనకున్న ఇతర విశిష్టతలు

1. మొట్టమొదటి వితంతు వివాహము జరిపించిన వ్యక్తి.
2. మొట్టమొదటి సమవిద్యా పాఠశాలను స్థాపించిన వ్యక్తి.
3. మొట్టమొదటి కులాంతర వివాహం జరిపించిన వ్యక్తి.
4. తెలుగులో మొట్ట మొదటి స్వీయచరిత్ర ఆయనదే.
5. తెలుగులో తొలి నవల వ్రాసింది ఆయనే.
6. తెలుగులో తొలి ప్రవాసనం వ్రాసింది ఆయనే

కందుకూరి వీరేశలింగం పంతులు గారు మనకు ఒక సంఘసంస్కర్త, అభ్యుదయవాదిగా, స్త్రీజనోద్ధారకునిగా, దర్శనమిస్తాడు. ఆనాటి సామాజంలో కొనసాగుతున్న సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాలు, కుల నిర్మూలన, బాల్యవివాహాలపై వ్యతిరేకతతో మరియు వితంతు వివాహాలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను చేపట్టి సంఘంలో కొనసాగుతున్న ఈ దురాచారాల నిర్మూలన కోసం కవిత్వాన్ని ఆలంబనగా చేసుకొని తన అభ్యుదయ భావాలే ప్రచార అస్త్రాలుగా చేసుకొన్న యుగకర్త. అంతేకాదు ఆనాటి సమాజంలో పేరుకుపోయిన అవినీతి, లంచగొండితనంను వ్యతిరేకించాడు.

నేటి సమాజంలో జరుగుతున్న లింగవివక్షత, లైంగిక వేధింపులు, అవినీతి అక్రమాలు, స్త్రీలపై జరుగుతున్న దాడులు, కుల, మత, ప్రాంతీయ బేదాలు, తీవ్రవాదం, ఆడపిల్లలపై అత్యాచారాలు వంటి సమస్యలు పరిష్కారానికి కందుకూరి వీరేశలింగం పంతులు గారు వంటి సంఘసంస్కర్తల అవసరం ఎంతైనా ఉంది. అంతేకాదు సమాజంములో ఐక్యతను, సమగ్రతను కాపాడడానికి కందుకూరి వీరేశలింగం పంతులు గారి సంఘసంస్కరణలు మరియు అభ్యుదయభావాలు సమాజానికి ఎంతో అవసరం. ఆయన కోరుకున్న కుల, మత, లింగ, ప్రాంత, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక వివక్షతలు లేని అవినీతి, లంచగొండి రహిత సమసమాజ దిశగా అడుగులు పడాలంటే కందుకూరి వీరేశలింగం పంతులు గారి అడుగు జాడలలో నవ భారత సమాజం ఆ దిశగా అడుగులు వేయాలి. అదే వారికి మనమిచ్చే బహుమానం. అంతేకాదు భారతదేశంలో 60% ఉన్న యువత ఆయన అభ్యుదయ భావాలను ఆచరణలో పెట్టడానికి దేశ సమైఖ్యత, సమగ్రతకు తమ వంతు పాత్రను పోషించాలి. అపుడే ఆయన కోరుకున్న నవ సమాజం సాకారమవుతుంది. ఆ దిశగా మనమందరం అడుగులు వేయడానికి మనవంతు ప్రయత్నం చేద్దాం.

<u>పాదసూచికలు</u>

1. ఆంధ్రుల చరిత్ర – సంస్కృతి – ఖండవల్లి లక్ష్మరంజనం
2. సాహిత్యం సంస్కరణ విప్లవం – ఎం.వి.రమమూర్తి
3. తెలుగుకవిత – సాంఘిక సిద్ధాంతాలు – ముదిగొండ వీరభద్రయ్య
4. రాయప్రోలు సాహిత్యం – సంస్కరణ దృక్పధం వ్యాసం – డా॥పి.సుమతీ నరేంద్ర
5. తెలుగునవలలో సామాజిక చైతన్యం
6. మనదేశంలో పునర్వికాసం రాదా? – డా॥ఇన్నయ్య
7. భారతీయ పునరుజ్జీవనం – డి.రామలింగం 1980
8. వీరేశలింగం పంతులు – సమగ్ర పరిశీలన – డా॥అక్కిరాజు రమాపతిరావు 1972
9. బోయి భీమన్న(అనువాదం) – కుల నిర్మూలన – హైద్రాబాద్ బుక్ ట్రస్ట్ హైదరాబాదు 1990
10. B. Kesava Narayana, Political and Social Factors in Modern Andhra
11. P.R.Rao, History of Modern Andhra
12. V.Ramakrishna, Social Reform Movement in Andhra
13. B.Kesava Narayana, Modern Andhra & Hyderbad -1858- 1956 A.D., 2016

❖ ❖ ❖